# కీర్తన 79

ఆసాపు కీర్తన.

దేవా, అన్యజనులు నీ స్వాస్థ్యములోనికి చొరబడియున్నారు; వారు నీ పరిశుద్ధాలయమును
అపవిత్రపరచియున్నారు; యెరూషలేమును పాడుదిబ్బలుగా చేసియున్నారు
2 వారు నీ సేవకుల కళేబరములను ఆకాశపక్షులకు ఎరగాను; నీ భక్తుల శవములను భూజంతువులకు
ఆహారముగాను పారవేసి యున్నారు
3 ఒకడు నీళ్లుపోసినట్లు యెరూషలేముచుట్టు వారి రక్తము పారబోసియున్నారు; వారిని పాతిపెట్టువారెవరు
లేరు.
4 మా పొరుగువారికి మేము అసహ్యులమైతిమి; మా చుట్టునున్నవారు మమ్ము నపహసించి యెగతాళి
చేసెదరు.
5 యెహోవా, ఎంతవరకు కోపపడుదువు? ఎల్లప్పుడును కోపపడుదువా? నీ రోషము అగ్నివలె ఎల్లప్పుడును
మండునా?
6 నిన్నెరుగని అన్యజనులమీదను, నీ నామమునుబట్టి ప్రార్థన చేయని రాజ్యములమీదను
నీ ఉగ్రతను కుమ్మరించుము
7 వారు యాకోబు సంతతిని మ్రింగివేసియున్నారు, వారి నివాసమును పాడుచేసియున్నారు
8 మేము బహుగా క్రుంగియున్నాము. మా పూర్వుల దోషములు జ్ఞాపకము చేసికొని నీవు మామీద
కోపముగా నుండకుము నీ వాత్సల్యము త్వరగా మమ్ము నెదుర్కొననిమ్ము
9 మా రక్షణకర్తవగు దేవా, నీ నామప్రభావమునుబట్టి మాకు సహాయము చేయుము
నీ నామమునుబట్టి మా పాపములను పరిహరించి మమ్మును రక్షింపుము.
10 –వారి దేవుడెక్కడ నున్నాడని అన్యజనులు పలుకనేల? ; మేము చూచుచుండగా ఓర్చబడిన నీ సేవకుల
రక్తమును గూర్చిన ప్రతిదండన జరిగినట్లు అన్యజనులకు తెలియబడనిమ్ము
11 చెరలోనున్నవాని నిట్టూర్పు నీ సన్నిధికి రానిమ్ము; నీ బాహుబలాతిశయమును చూపుము
చావునకు విధింపబడినవారిని కాపాడుము.
12 ప్రభువా, మా పొరుగువారు నిన్ను నిందించిన నిందకు ప్రతిగావారి యెదలోనికి ఏడంతలు నిందను
కలుగజేయుము
13 అప్పుడు నీ ప్రజలమును నీ మంద గొఱ్ఱెలమునైన మేము, సదాకాలము నీకు కృతజ్ఞతాస్తుతులు
చెల్లించెదము. తరతరముల వరకు నీ కీర్తిని ప్రచురపరచెదము

# Psalm 79

1 O god, the heathen are come into thine inheritance; thy holy temple have they defiled; they have laid Jerusalem on heaps.

2 The dead bodies of thy servants have they given to be meat unto the fowls of the heaven, the flesh of thy saints unto the beasts of the earth.

3 Their blood have they shed like water round about Jerusalem; and there was none to bury them.

4 We are become a reproach to our neighbours, a scorn and derision to them that are round about us.

5 How long, LORD? wilt thou be angry for ever? shall thy jealousy burn like fire?

6 Pour out thy wrath upon the heathen that have not known thee, and upon the kingdoms that have not called upon thy name.

7 For they have devoured Jacob, and laid waste his dwelling place.

8 O remember not against us former iniquities: let thy tender mercies speedily prevent us: for we are brought very low.

9 Help us, O God of our salvation, for the glory of thy name: and deliver us, and purge away our sins, for thy name's sake.

10 Wherefore should the heathen say, Where is their God? let him be known among the heathen in our sight by the revenging of the blood of thy servants which is shed.

11 Let the sighing of the prisoner come before thee; according to the greatness of thy power preserve thou those that are appointed to die;

12 And render unto our neighbours sevenfold into their bosom their reproach, wherewith they have reproached thee, O Lord.

13 So we thy people and sheep of thy pasture will give thee thanks for ever: we will shew forth thy praise to all generations.